# తుదిపలుకు

పాఠక మహాశయులకు,

సంఘమిత్ర ఉగాది సంచికలోని శీర్షికల గురించి పాఠకుల అభిప్రాయములకు, సూచనలకు ధన్యవాదములు. ముఖచిత్రము మీకందరికీ నచ్చినందుకు ఆనందిస్తున్నాము. కళాకారిణి కుమారి అరుణగారికి ధన్యవాదములు. సంఘమిత్ర చేబడుతున్న కార్యక్రమములకు విశేష స్పందన లభిస్తున్నదని తెలియజేయుటకు ఆనందిస్తున్నాము. విశాఖపట్టణములో జరిగిన మేధావధానము కార్యక్రమము గురించి కార్యక్రమమునకు ముందు, తరువాత ఈనాడులో ప్రచురించబడిన విషయములు ప్రక్క పుటలో గమనించవచ్చు. మేధావధాన విశేషములు కాణ్వమంజరి పత్రికలో ప్రచురించబడినవి. ఇక మీ వంతుగా - మీ రచనలను మాకు పంపి, మీకున్న విజ్ఞానమును నలుగురితో పంచుకోడానికి సంఘమిత్ర 'వేదిక'ను ఉపయోగించుకోమని మనవి. దయచేసి మీరు పంపదలచుకొన్న విషయములను susri@sanghamitra.org కి E-mail ద్వారా పంపమని కోరుతున్నాము.

సంక్రాంతి సంచికలోని పద'చదరంగం', చెప్పుకోండి చూద్దాం!, సమస్యల'తోరణం', "Kids Crossword" లను సాధించడానికి ప్రయత్నం చేసిన వారందరికి మా అభినందనలు. ఈసారి సమాధానములు పంపినవారు ఎక్కువే అయినా, సరియైన సమాధానములు మొదట పంపిన శ్రీ వి. రామకృష్ణ గారికి బహుమతిని ప్రకటించడం జరిగింది. గమనించే ఉంటారు. ఈ సంచికలోని పద'చదరంగం', సమస్యల'తోరణం', చెప్పుకోండి చూద్దాం! సమాధానములు సెప్టెంబరు 15 వ తేదీ లోగా ఇ-మెయిల్ ద్వారాగాని, తపాలా (Postal) ఉత్తరము ద్వారా గాని క్రింది నీయబడిన E-mail లేదా Postal చిరునామాకు పంపగలరు. పద'చదరంగం' విజేత అయ్యేందుకు గడువులోపల సమాధానములు పంపవలసి ఉంటుంది. ప్రయత్నించండి మరి. విజయోస్తు!

**గమనిక**: సమాధానములు పంపుటకు ఆఖరు తేదీ సెప్టెంబరు 15.

సంపాదక బృందం.

మా చిరునామా:
Editor,
Sanghamitra,
12450 Lyric Ct.,
Saint Louis,
MO 63146.

Phone : (314) 878-9516
E-mail :
susri@sanghamitra.org
లేదా
ainapura@yahoo.com

విశాఖపట్టణంలో మార్చి 30వ తారీఖున జరిగిన మేధావధానమునకు సంబంధించిన ప్రకటనలు క్రింద చూడవచ్చు. 50 మంది హాజరైన ఈ కార్యక్రమ విశేషాలు గత సంచికలోని 'ప్రవాసాంధ్రుల పేజీ'లో గమనించవచ్చు.



ప్రాణాలర్పించిన విప్లవకారులు, జెలియన్ వాలాబాగ్‌లో దారుణమా రణకాండ, మీరట్ దౌర్జన్యకాండ దృశ్యాలు కళ్లకు కడుతున్నాయి. సోమవారం వరకు ఉండే ఈ ప్రదర్శన ప్రవేశం పూర్తిగా ఉచితం. చిన్నారులూ మరెందుకు ఆలస్యం... ప్రదర్శన చూసి వద్దమా. మహనీయుల మహోన్నత కార్యాలను తెలుసుకుందామా.
– న్యూస్‌టుడే, బీచ్‌రోడ్డు, పెదవాల్తేరు

**వివరాలు కావాలంటే**

కె.సీత, పర్యవేక్షకురాలు, జిల్లా బాలభవన్, రెండో అంతస్థు, గురజాడ కళాక్షేత్రం, సిరిపురం అనే చిరునామాలో గానీ, 0891-2509629, 93472 59730 ఫోన్‌నెంబర్లలో సంప్రదించాలి.

★ టైలరింగ్, ఎంబ్రాయిండరీ ... పోతుంది.

న్యూస్‌టుడే, ఎం.వి.పి.కాలనీ, సిరిపురం

**మేధావధానానికి వెళతారా**

పిల్లలకు గణితంపై ఆసక్తి పెంచడానికి సంఘమిత్ర ఆధ్వర్యంలో శ్రీనివాస రామానుజన్ మేథమేటిక్స్ క్లబ్ ఆదివారం మేధావధానం నిర్వహించనుంది. మధ్యాహ్నం 4 గంటలకు కనకమహాలక్ష్మి దేవాలయం వద్ద శ్రీ కనకమహాలక్ష్మి కల్యాణ మండపంలో అవధానాన్ని ఏర్పాటు చేశారు. ఆసక్తి గల విద్యార్థులు ఫోన్‌నెంబరు 99851 09730కు సంప్రందించవచ్చు.. – న్యూస్‌టుడే, సీతంపేట

*మేధావధానానికి వెళతారా?' అంటూ ఈనాడు వార్తా పత్రికలో ప్రచురితమైన ప్రకటన.*



01/04/08 Eenadu

17

# మేధావధానానికి విశేష స్పందన

పూర్ణామార్కెట్ : ఉత్తరాంధ్రుల ఆరాధ్యదైవం శ్రీ కనక మహాలక్ష్మి అమ్మవారి దేవస్థానంలో సంఘమిత్ర సంస్థ ఆధ్వర్యంలో జరిగిన మేధావధానానికి విశేష స్పందన లభించింది. పుసులూరి శ్రీచలం పంచమ మూలంలోని ఒక సంఖ్యను 9 చేత భాగించినప్పుడు వచ్చే శేషం, యేలూరి శ్రీహర్ష రెండు వరుస సంఖ్యల వర్గాల భేదాలు, అయినారపు స్వాతి కీర్తన అయిదంకెల సంఖ్యను 11తో గుణిస్తే వచ్చే సంఖ్యలను తక్కున చెప్పడం ఆహుతులను ఆశ్చర్చపరిచింది. క్యాలిక్యులేటర్లు వంటివి ఉపయోగించకుండా సునాయసంగా చెప్పడాన్ని పలువురు కొనియాడారు. సంఘమిత్ర ప్రతినిధి రామచంద్రమూర్తి, తదితరులు పాల్గొన్నారు.

*ఏప్రియల్ 1వ తేదీన ఈనాడులో ప్రచురించబడిన వార్త.*